

... మహిళా హాస్టల్ వార్డెన్ మృతి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా హాస్టల్ వార్డెన్ నాగమల్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.




మన్నికైనవే ఎన్నుకోండి

ఆడేటప్పుడు, శిక్షణ పొందే సమయంలో క్రీడా పరికరాలు, దుస్తులు, బూట్లు వినియోగించకపోతే గాయపడే ప్రమాదముంటుంది.

12 లో

9.55 అడుగులకు నీటి మట్టం



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శుక్రవారం గోదావరి మిగులు జలాల విడుదలను నిలిపివేశారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.55 అడుగులకు చేరింది. డెల్టా కాలువలకు నీరు విడుదల చేయలేదు.

న్యూస్‌రీల్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ బిందుమాధవ్

తాళ్లరేవు: యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. జాతీయ రహదారి 216లోని పోలేకుర్రు వై.జంక్షన్ వద్ద శుక్రవారం నాకాబందీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యుద్ధం నేపథ్యంలో అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉన్నాయని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రద్దీగా ఉండే రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్లలో తనిఖీలు నిర్వహించాలన్న డీజీపీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ రూరల్ సీఐ చైతన్యకృష్ణ, కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

డీఎస్సీపై 13న అవగాహన సదస్సు

కాకినాడ సిటీ: యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యాన ఈ నెల 13న డీఎస్సీ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు టి.రవి చక్రవర్తి, జి.ప్రభాకరవర్మ శుక్రవారం విలేకర్లకు ఈ విషయం తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి కాకినాడ సూర్య కళా మందిరంలో ఈ సదస్సు జరుగుతుందన్నారు. పోటీ పరీక్షల నిపుణులు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, ఆయన బృందం వివిధ అంశాలను బోధిస్తారన్నారు. సదస్సుకు వచ్చిన వారికి లక్ష్మణరావు సౌజన్యంతో రూపొందించిన విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తామన్నారు. స్టడీ మెటీరియల్‌ను రవి చక్రవర్తి, ప్రభాకరవర్మ ఆవిష్కరించారు. సదస్సు పూర్తి వివరాలకు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు టి.రామలక్ష్మి (99595 62666), కె.పెద్దిరాజు(96526 77889)లను సంప్రదించాలన్నారు.

'అమ్మ ఒడి' వేస్తున్నామంటూ దోచేశాడు

కొత్తపల్లి: రెండేళ్లుగా అందని అమ్మ ఒడి సొమ్ము వేస్తున్నామంటూ ఓ సైబర్ నేరగాడు ఫోన్ పే ద్వారా సొమ్మును దోచేశాడు. బాధితుల కథనం ప్రకారం.. ఉప్పాడ గ్రామానికి చెందిన వి.దుర్గాప్రసాద్‌కు శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి అని చెబుతూ ఓ ఆగంతకుడు ఫోన్ చేశాడు. 'గత ప్రభుత్వంలో మీ వలంటీర్ మీకు సేవలు అందించాడు. మీరు సంతృప్తి చెందారా?' అని అడిగాడు. 'గత రెండు సంవత్సరాలుగా అమ్మ ఒడి సొమ్ము అందలేదు. ఆ సొమ్ము ఫోన్ పే ద్వారా అందిస్తాం' అంటూ ఫోన్ పే యాప్ ఓపెన్ చేయాలని చెప్పాడు. దుర్గా ప్రసాద్ ఫోన్ పే ఓపెన్ చేసిన తర్వాత దుర్గా ప్రసాద్ పేరిట కొత్త అకౌంట్ ఓపెన్ చేయించాడు. దుర్గాప్రసాద్ అసలు అకౌంట్ నుంచి కొత్త అకౌంట్‌లోకి నాలుగు విడతలుగా రూ.28 వేలు జమ చేయించుకుని, ఆ సొమ్ము కాజేశాడు. ఫోన్ ఆపవద్దని, ఆపితే మీ బ్యాంకులో సొమ్ము పూర్తిగా మాయమవుతుందని భయపెట్టాడు. దుర్గాప్రసాద్ ఈ విషయాన్ని వలంటీర్‌కు, స్నేహితులకు చెప్పుకొని చివరకు మోసపోయానని గ్రహించాడు. దీనిపై కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పాడు.

ప్రశ్నించే గొంతుపై కత్తి

- మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తారా?
- సోషల్ మీడియాపై ఉక్కుపాదమా?
- అప్రజాస్వామిక పోకడలు వీడండి
- ప్రజాసంఘాల నేతలు, మేధావుల విమర్శ



సాక్షి ప్రతినిధి, కాకినాడ: రాష్ట్రంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతోందని, ప్రశ్నించడమే పాపం అన్నట్టుగా ఉందని, ప్రశ్నించే గొంతులపై నిరంకుశ ఖడ్గం పెడుతున్నారని ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, జర్నలిస్టు నాయకులు విమర్శిస్తున్నారు. ప్రజల హక్కుల కోసం మొదటి వరుసలో నిలిచే పత్రికలు, ప్రజాస్వామ్యవాదులపై అక్రమంగా కేసులు పెట్టడం తగదని కూటమి ప్రభుత్వానికి హితవు పలుకుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో పలు జిల్లాల్లో సాక్షి విలేకర్లపై అక్రమంగా కేసులు నమోదు చేసి భయోత్పాతం సృష్టించే సంస్కృతిని ఖండిస్తున్నారు. గడచిన 11 నెలలుగా ఎక్కడ, ఎవరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా అక్రమంగా కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తుతున్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదం



నెల్లూరు, గుంటూరు తదితర జిల్లాల్లో మీడియా ప్రతినిధులపై కేసుల నమోదు, తాజాగా సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి ఇంట్లోకి ఎటువంటి సెర్చ్ వారెంటు లేకుండా పోలీసులు చొరబడటం ద్వారా పాలకులు ఏం చెప్పదలుచుకున్నారు? గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఇలాంటివి చూడలేదు. సూపర్ సిక్స్‌తో పాటు యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండర్ వంటి హామీలు అమలు చేయాలని అడగడం ఎలా తప్పవుతుంది? పేద, మధ్యతరగతి వర్గాల శ్రేయస్సును కాంక్షించే వారిని అక్రమ కేసులతో వేధించడం ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరం. క్షేత్ర స్థాయి పరిణామాలపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం పెద్ద నేరమన్నట్టు పోలీసులు వ్యవహరించడాన్ని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలి. ఇటువంటి దుష్ట సంప్రదాయాన్ని కట్టడి చేయాలి. ప్రజలకు జవాబుదారీ గా ఉండాల్సిన ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యవాదులు చూస్తూ ఊరుకుంటారనుకోవడం అవివేకం. అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కేసి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు.

– **కర్నాకుల వీరాంజనేయులు,** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రైతు కూలీ సంఘం

అవివేకం.. అప్రజాస్వామికం



ప్రజాస్వామ్య దేశంలో పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రభుత్వ వ్యతిరేకతను ఆకళింపు చేసుకుని తగిన సంస్కరణల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి. అంతే కానీ ప్రశ్నించే వారిని వేధించాలనుకోవడం అప్రజాస్వామికమే అవుతుంది. పత్రికలు, జర్నలిస్టులపై వేధింపులను రాజ్య హింసగానే పరిగణించాలి. పత్రిక ఎడిటర్‌ను సైతం వేధించడం సరి కాదు. సమాజ పరిస్థితులతో పాటు ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే మీడియా నైతిక ధైర్యాన్ని దెబ్బ తీయాలనుకోవడం అవివేకం.

– **వలవల శ్రీనివాసరావు,** రిటైర్డ్ ఇంగ్లిష్ ప్రొఫెసర్, పీఆర్ డిగ్రీ కళాశాల, కాకినాడ

ఈ సంస్కృతి మంచిది కాదు



పత్రికలు, మీడియా ప్రతినిధులపై వేధింపులు, కేసుల సంస్కృతి మంచిది కాదు. పాలనా వైఫల్యాలను పత్రికలు ఎత్తి చూపడం ద్వారా వాటిని సరిదిద్దుకునేందుకు ప్రభుత్వానికి అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం తన బాధ్యతను గుర్తెరిగేలా మీడియా స్పందించడం తప్పెలా అవుతుంది? పత్రికా స్వేచ్ఛను హరించే హక్కు ఏ ఒక్కరికీ లేదు. మీడియా స్వేచ్ఛను హరించడం ద్వారా నియంతృత్వం వైపు పయనిస్తారా అని ప్రజలు రోడ్ల పైకి వచ్చి ఆందోళనలు చేసే పరిస్థితి ఉత్పన్నం కాకుండా పాలకులు గుర్తెరిగి వ్యవహరించాలి. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి.

– **నదీముల్లాఖాన్ దురానీ,** ఏపీయూడబ్ల్యూజే సీనియర్ సభ్యుడు, కాకినాడ

చండీ హోమం నిలిపివేత

- సత్యదేవుని కల్యాణోత్సవాల వేళ భక్తులకు నిరాశ
- నిర్వహణకు రుత్విక్కులు లేరన్న వైదిక కమిటీ
- గతంలో సరిపోయి, ఇప్పుడు ఎందుకు సరిపోరని ప్రశ్న
- వెలవెలబోయిన వనదుర్గ ఆలయం



2024 మే 24: సత్యదేవుని శ్రీపుష్పయాగం నాడు చండీహోమంలో పాల్గొన్న చైర్మన్ రోహిత్

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలో వైదిక కార్యక్రమాల నిర్వహణలో ఏడాదికో రూలు పాటిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. సత్యదేవుని కల్యాణోత్సవాల సందర్భంగా 2023, 2024 సంవత్సరాల్లో రత్నగిరి వనదేవత వనదుర్గ అమ్మవారికి చండీ, ప్రత్యంగిర హోమాలను దేవస్థానం పండితులు యథావిధిగా నిర్వహించారు. ఈ ఏడాది కల్యాణోత్సవాల్లో మాత్రం ఇతర వైదిక కార్యక్రమాలతో పాటు అమ్మవారి హోమాలు కూడా నిలుపు చేశారు. దీంతో, శుక్రవారం జరగాల్సిన చండీ హోమం జరగలేదు. ఈ విషయం తెలియక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు చండీ హోమం నిర్వహించడం లేదని తెలిసి నిరాశగా వెనుదిరిగారు. ఈ నెల 12న పౌర్ణమి నాడు జరగాల్సిన ప్రత్యంగిర హోమం కూడా నిలుపు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది ఇలా ఎందుకు నిలుపు చేశారని వైదిక కమిటీలోని పండితులను అడిగితే హోమాల నిర్వహణకు రుత్విక్కులు చాలరని ఒకరు.. స్వామివారి కల్యాణ మహోత్సవాల సమయంలో మరే ఇతర కార్యక్రమాలూ జరగకూడదని మరొకరు చెబుతున్నారు. గతంలో జరిగాయని అడిగితే అప్పుడు చేశారు కానీ, ఇప్పుడు నిలిపివేశామని అంటున్నారు.

అన్నీ తెలిసిన వారుంటే..

వాస్తవానికి సత్యదేవుని కల్యాణోత్సవాలు నిర్వహించినప్పుడు ఇప్పటిలా గతంలో ఎప్పుడూ హోమాలు నిలిపివేయలేదు. గతంలో కరోనా సమయంలో సైతం హోమాలు నిర్వహించారు. భక్తుల్ని మాత్రం అనుమతించలేదు. 2023లో దేవదాయ శాఖ సీనియర్ రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్‌జేసీ) చంద్రశేఖర్ ఆజాద్ కార్యనిర్వహణాధికారి(ఈఓ)గా ఉన్నారు. ఆయన ఊరుకోరనే ఉద్దేశంతో అప్పట్లో హోమాలు నిలుపు చేయలేదు. అలాగే, ప్రస్తుత దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ గత ఏడాది ఈఓగా ఉన్నారు. ఆయనకు అన్నీ తెలుసు. అందువలన అప్పుడు కూడా హోమాలు నిలుపు చేయలేదు. ఈసారి మాత్రం వనదుర్గ అమ్మవారి హోమాలు నిలుపు చేయాలని పండితులు చెప్పగానే ప్రస్తుత ఈఓ వీర్ల సుబ్బారావు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. పండితులు సలహా ఇచ్చినా గతంలో కల్యాణోత్సవాల సందర్భంగా ఈ హోమాలు నిర్వహించారో లేదో పరిశీలిస్తే వాస్తవం తెలిసి ఉండేది.



చండీహోమం లేక శుక్రవారం వెలవెలబోయిన వనదుర్గ అమ్మవారి ఆలయం

పూర్వపు దేవస్థానం చైర్మన్ ఐవీ రామ్‌కుమార్‌కు వనదుర్గ అమ్మవారంటే ఎంతో భక్తి. 1995లో అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ సమయంలో వనదుర్గ అమ్మవారి మూలవిరాట్టును కదిపి బాలాలయంలో పెట్టారు. ఆ సమయంలో కొన్ని అపచారాలు జరిగాయి. అప్పట్లో రామ్‌కుమార్ పదవికి కోర్టు ద్వారా ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ తరువాత ఆయన అమ్మవారి కార్యక్రమాల్లో ఎప్పుడు ఎటువంటి ఇబ్బందులు కలిగినా ఒప్పుకునేవారు కాదు. ఒకవేళ ఆయన ఇప్పుడు ఉండి ఉంటే వనదుర్గ అమ్మవారి హోమాలు నిలిపివేయడానికి అంగీకరించి ఉండేవారు కాదని పలువురు అంటున్నారు. ప్రస్తుత చైర్మన్ ఐవీ రోహిత్‌కు అంత అనుభవం లేకపోవడంతో చూసీ చూడనట్లు ఊరుకుంటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీటన్నింటి నేపథ్యంలో అన్నీ తెలిసిన వారుంటే ఒకలా.. ఏమీ తెలియని వారుంటే మరోలా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శ వస్తోంది.

గతంలోనూ..

చంద్రశేఖర్ ఆజాద్ 2023లో ఈఓగా ఉన్నప్పుడు క్యూ లైన్ కోసం పాత నివేదన శాలను తొలగించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. అప్పట్లో నివేదన శాలకు భూస్పర్శ లేకపోయినా ఫర్వాలేదని చెప్పి సర్క్యులర్ మండపం పై అంతస్తు మీద దాత చేత నివేదన శాల నిర్మింపజేశారు. అలాగే, జ్యోతిర్మయి సత్యదేవుని వ్రతం నిర్వహణపై ఆజాద్‌కు లిఖిత పూర్వకంగా సలహా ఇచ్చారు. ఈ వ్రతం నిర్వహణకు రూ.30 లక్షలతో అకౌంట్స్ సెక్షన్ కార్యాలయాన్ని మండపంగా మార్చి, ఏసీలు కూడా ఏర్పాటు చేయించారు. ఆజాద్ తరువాత రామచంద్ర మోహన్ ఈఓగా వచ్చాక సర్క్యులర్ మండపం పైనున్న నివేదన శాలలో నివేదనలు చేయడం తప్పని, నివేదన శాలకు భూస్పర్శ ఉండాలని, అలాగే, జ్యోతిర్మయి వ్రతం చేయకూడదని పండితులు నివేదిక ఇచ్చారు. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా 12వ తేదీన ప్రత్యంగిర హోమం నిలుపుదలను పునఃపరిశీలించాలని భక్తులు కోరుతున్నారు.

ఘనంగా అరుంధతీ నక్షత్ర దర్శనం

- శాస్త్రోక్తంగా స్థాలీపాక హోమాలు
- రావణబ్రహ్మ వాహనంపై కోలాహలంగా ఊరేగింపు

అన్నవరం: వార్షిక దివ్య కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మూడో రోజైన శుక్రవారం సాయంత్రం నవదంపతులైన సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీ దేవి అమ్మవార్లకు దర్బారు మండపంలో స్థాలీపాక హోమాలు ఘనంగా నిర్వహించారు. రాత్రి ఏడు గంటలకు స్వామి, అమ్మవార్లను తూర్పు రాజగోపురం ముందుకు మంగళవాయిద్య ఘోష నడుమ ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. అక్కడ స్వామి, అమ్మవార్లకు పండితులు అరుంధతీ నక్షత్రం చూపించి, పూజలు చేశారు. కార్యక్రమంలో వేద పండితులు గొల్లపల్లి ఘనపాఠి, ప్రధానార్చకుడు కోట సుబ్రహ్మణ్యశర్మ, దేవస్థానం వైదిక కార్యక్రమాల పర్యవేక్షకుడు నాగాభట్ల కామేశ్వరశర్మ, వైదిక కమిటీ సభ్యుడు చామర్తి కన్నబాబు, వ్రత పురోహితులు పాలంకి పట్టాభి, అంగర సతీష్, కొంపెల్ల మూర్తి, అర్చకులు దత్తాత్రేయశర్మ, సుధీర్, పరిచారకులు పవన్ పాల్గొన్నారు.

రావణబ్రహ్మ వాహనంపై సత్యదేవుని ఊరేగింపు

సత్యదేవుడు, అమ్మవారిని రాత్రి రావణబ్రహ్మ వాహనంపై ఘనంగా ఊరేగించారు. రాత్రి 9 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పండితులు కొండ దిగువన ఉన్న తొలి పావంచా వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన రావణబ్రహ్మ వాహనంపై వేంచేయించి, పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లను దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ వీర్ల సుబ్బారావు దర్శించి పూజలు చేశారు. అనంతరం రావణబ్రహ్మ వాహనం ముందు కుంభపు రాశి వేసి, కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించారు. తొలి పావంచా నుంచి ఆంధ్రా బ్యాంక్ సెంటర్ వరకూ, తిరిగి తొలి పావంచా వరకూ ఈ ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా పలువురు కళాకారులు వివిధ కళారూపాలను ప్రదర్శించారు. ఊరేగింపును చూసేందుకు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాగా, ఊరేగింపులో పోలీసులు లేకపోవడం, వాహనాలను నియంత్రించకపోవడంతో మెయిన్ రోడ్డుపై కొద్ది సేపు ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలు గ్రామంలోకి రాకుండా పోలీసులు, అధికారులు మళ్లించకపోవడంతో రెండు వైపుల నుంచీ వాహనాలు వన్‌వేలో రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఊరేగింపులో పోలీసులు లేకపోవడం ఆశ్చర్యం.



సత్యదేవుడు, అమ్మవార్లకు అరుంధతీ నక్షత్ర దర్శనం చేయిస్తున్న పండితులు



రావణబ్రహ్మ వాహన ఊరేగింపునకు వచ్చిన గ్రామస్తులు

అన్నవరంలో నేడు

తెల్లవారుజామున 3.00 : సుప్రభాత సేవ
ఉదయం 8.00 : చతుర్వేద పారాయణ
మధ్యాహ్నం 2.30 : అనివేటి మండపంలో సత్యదేవుడు, అమ్మవారి సమక్షంలో సరస్వతీ పూజ, వేద పండిత సదస్సు **రాత్రి 9.00 :** కొండ దిగువన పొన్నచెట్టు వాహనంపై సత్యదేవుడు, అమ్మవారి ఊరేగింపు
ఉదయం 7.00 – 10.00, సాయంత్రం 5.00 – రాత్రి 11.00 : రత్నగిరి కళావేదికపై, కొండ దిగువన సాంస్కృతిక కార్యక్రమాలు



రావణబ్రహ్మ వాహనం మీద ప్రత్యేక అలంకరణలో సత్యదేవుడు, అమ్మవారు

ఎన్నేళ్లీ రెడ్ సిగ్నల్?

- కాకినాడ – కోటిపల్లి లైన్‌ను పట్టించుకోరా?
- రైల్వే ట్రాక్ మీదనే పిచ్చిమొక్కలు
- ధ్వంసమైన రైల్వే స్టేషన్లు
- గతంలో 45.30 కిలోమీటర్ల పొడవున ట్రాక్ నిర్మాణం
- విద్యుద్దీకరణకు రూ.90 కోట్లు
- రెండు విడతలుగా రూ.30 కోట్ల కేటాయింపు
- పట్టాలెక్కని పనులు
- తొలి దశలో కాకినాడ నుంచి కోటిపల్లి ప్యాసింజర్
- తరువాత రైల్ బస్సు రాకపోకలు
- గూడ్స్ నిర్వహణతో ఆదాయం
- ఆరేళ్లుగా పూర్తిగా నిలిచిన రాకపోకలు

సాక్షి, అమలాపురం: కోనసీమ ప్రజల చిరకాల వాంఛ కాకినాడ – నర్సాపురం రైల్వే లైన్. దీని నిర్మాణానికి 2004లో పునాది పడింది. 21 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ పూర్తి కాలేదు. కాకినాడ నుంచి కోటిపల్లి వరకూ రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయి. మొత్తం ప్రాజెక్టు పొడవు 102.507 కిలోమీటర్లు కాగా, కోటిపల్లి వరకూ 45.30 మేర పూర్తయ్యింది. బ్రిటిష్ కాలంలో 1928 నుంచి 1940 వరకు కాకినాడ నుంచి కోటిపల్లి వరకు రైల్వే లైన్ ఉండేది. తరువాత నిలిచిపోగా 2004లో తిరిగి మొదలైంది. తొలుత చెన్నై నుంచి కాకినాడ మధ్య తిరిగే సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను కాకినాడ – కోటిపల్లి మధ్య ప్యాసింజర్‌గా తిప్పేవారు. భారీ నష్టాలు వస్తుండటంతో తరువాత రైలు బస్సు ప్రవేశపెట్టారు. ఇది చాలాకాలం సేవలందించింది. ఇది కూడా నష్టదాయకమని నిలిపివేశారు. ఆరేళ్లుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇదే సమయంలో కోట్ల రూపాయల లాభాలు తెచ్చిపెట్టిన బియ్యం ఎగుమతులను కూడా నిలిపివేయడం గమనార్హం. కోటిపల్లి నుంచి వ్యాగన్ల ద్వారా ఇసుక కూడా ఎగుమతి అయ్యేది. గతంలో రామచంద్రపురం స్టేషన్ నుంచి బియ్యం ఎగుమతులు జోరుగా సాగేవి. నెలకు రూ.5 కోట్ల వరకు ఆదాయం వచ్చేది. అయితే ఇతర ప్రాంతాల ఎగుమతిదారుల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా ఇక్కడకు రైల్వే అధికారులు గూడ్స్ రైలు పంపలేదనే విమర్శలున్నాయి.



కాకినాడ – కోటిపల్లి మధ్య తిరిగిన రైలు బస్సు



నిరుపయోగంగా మారిన కోటిపల్లి రైల్వేలైన్

ట్రాక్ మీద తుప్పలు.. శిథిలమైన స్టేషన్లు

కాకినాడ – కోటిపల్లి మధ్య ఆరేళ్లుగా రైలు రాకపోకలు నిలిచిపోవడంతో రైల్వే ట్రాక్, స్టేషన్లు ధ్వంసమవుతున్నాయి. రైల్వే ట్రాక్‌పై పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. ట్రాక్ మీద వేసిన రాళ్లు చెల్లాచెదురయ్యాయి. రోడ్డు క్రాస్ చేసే చోట ఏర్పాటు చేసిన గేట్లు ఊడిపోయాయి. చిన్నచిన్న ఇనుప, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయి. స్టేషన్లు సైతం ధ్వంసమయ్యాయి. గుమ్మాలు, ఇతర వస్తువులు తరలించుకుపోయారు. భవనాల కిటికీలు కూడా ఊడిపోయాయి. స్టేషన్, ప్లాట్‌ఫామ్‌ల మీద కూడా పిచ్చి మొక్కలు మొలిచాయి. ఈ రైల్వే లైన్‌లో అతి పెద్ద స్టేషన్ అయిన రామచంద్రపురం పరిస్థితి మరీ దారుణం. బహిరంగ మరుగుదొడ్డిగా మారిపోయింది. జిల్లా పరిధిలోకి వచ్చే కోటిపల్లి, దంగేరు, ద్రాక్షారామ, రామచంద్రపురం వంటి స్టేషన్లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి.



ధ్వంసమైన రైల్వే గేట్ భవనాలు

కాకినాడ – కోటిపల్లి రైల్వే లైన్ విద్యుద్దీకరణకు నిధులు కేటాయించినా పనులు జరగడం లేదు. మొత్తం రూ.90 కోట్లు అయ్యే ఈ పనులకు 2023–24లో రూ.9 కోట్లు, 2024–25లో రూ.21 కోట్ల చొప్పున మొత్తం రూ.30 కోట్లు కేటాయించారు. కానీ పనులు మొదలు కాలేదు. పాత రైల్వే లైన్ మరమ్మతులకు రూ.10 కోట్లు కేటాయించినా పనులు చేయడం లేదని ఈ ప్రాంత వాసులు చెబుతున్నారు. కనీసం ఉన్న రైల్వే లైన్‌ను వినియోగంలోకి తీసుకు రావాలని కోరుతున్నారు.

అమలాపురం వరకు పూర్తి చేయాలి



కాకినాడ – నర్సాపురం రైల్వేలైన్‌లో గౌతమీ వంతెనకు సంబంధించి పియర్ల నిర్మాణం పూర్తయ్యింది. గెడ్డర్లకు టెండర్లు పూర్తి కావడంతో పనులు జరుగుతున్నాయి. వంతెన దాటిన తరువాత పది కిలోమీటర్ల ట్రాక్ నిర్మాణం పూర్తయితే అమలాపురం వరకు రైలు వచ్చే అవకాశముంది. దీనివల్ల రైల్వేకు ప్రయాణికుల ఆదాయం, గూడ్స్ ఆదాయం కూడా పెరుగుతుంది.

– **బండారు రామ్మోహనరావు,** కోనసీమ జేఏసీ కన్వీనర్, అమలాపురం

గూడ్స్ రైళ్ల ద్వారా ఆదాయం



ప్రయాణికుల కన్నా గూడ్స్ ద్వారా రైల్వేకు ఆదాయం వస్తోంది. ఈ విషయం రైల్వే గుర్తుంచుకోవాల్సి ఉంది. రామచంద్రపురం పరిసర ప్రాంతాల నుంచి కేరళకు బొండాల రకంతో పాటు పలు రకాల ధాన్యం దేశంలో పలు ప్రాంతాలకు ఎగుమతి అవుతోంది. గూడ్స్ రాకపోకలు మొదలైతే రైల్వే ట్రాక్‌కు ఇప్పుడున్న దుస్థితి ఉండదు.

– **కొవ్వూరి త్రినాథ్‌రెడ్డి,** రామచంద్రపురం రైల్వే ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు

చిట్టడవిలా కోటిపల్లి రైల్వే స్టేషన్



చిట్టడవిలా ఉన్న కోటిపల్లి రైల్వే స్టేషన్

అడవుల్లో రైల్వే స్టేషన్‌లను చూడడం కోనసీమ జిల్లా వాసులకు అరుదు. కాని కోటిపల్లి రైల్వే స్టేషన్, దాని పరిసరాలను చూస్తే అడవిలోని రైల్వే స్టేషన్ చూసినట్టు ఉంటోంది. ఒకప్పుడు కొబ్బరి, క్రోటన్ మొక్కలు.. స్టేషన్‌ను ఆనుకుని పచ్చని వరిచేలతో అందంగా ఉండే ఈ స్టేషన్ చుట్టూ ఏపుగా పెరిగిన వివిధ రకాల పిచ్చి మొక్కలతో ఇప్పుడు చిట్టడవిని తలపిస్తోంది.

నమ్మండి ఇది రైల్వే ప్లాట్‌ఫామ్



రామచంద్రపురం రైల్వే స్టేషన్‌లోని తుప్పలు, ముళ్ల పొదలతో నిండిపోయిన రైల్వే ప్లాట్‌ఫామ్, రైల్వే ట్రాక్‌లు

తుప్పలు, ముళ్లపొదలు మొలిచిన ఇది రైల్వే ట్రాక్, రైల్వే ప్లాట్‌ఫామ్ అంటే నమ్మడం కష్టమే అయినా ఇది నిజం. కాకినాడ – నర్సాపురం రైల్వే ప్రాజెక్టు పరిధిలో కాకినాడ నుంచి కోటిపల్లి వరకూ గతంలో నిర్మించిన రైల్వే ట్రాక్ పరిస్థితి ఇది. ట్రాక్ మీద, ప్లాట్‌ఫామ్ మీద పిచ్చి మొక్కలు మొలిచాయి. రామచంద్రపురంలో ఉన్న రైల్వే స్టేషన్ ధ్వంసమైంది. గతంలో ఇక్కడ నుంచి రైలు మీద కాకినాడకు, కోటిపల్లికి ప్రయాణికులు వెళ్లేవారు. రూ.కోట్ల విలువైన బియ్యం ఎగుమతి జరిగేది. ఈ స్టేషన్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ కూడా ఉండేది. ఇప్పుడు రైల్వే రాకపోకలు లేక స్టేషన్ ఇలా శిథిలావస్థకు చేరింది.

ఇది రైళ్లు తిరగని రైల్వే ట్రాక్



తుప్పలతో నిండిపోయిన రైల్వే ట్రాక్

తుప్పలతో మూసుకుపోయిన ఇది రైళ్లు తిరగని రైల్వే ట్రాక్. కాకినాడ – కోటిపల్లి రైల్వే ట్రాక్ దుస్థితి ఇలా మారింది. ఇది రామచంద్రపురం – ద్రాక్షారామం రైల్వే స్టేషన్‌ల మధ్య చిన్న తాళ్లపొలం వద్ద రైల్వే గేట్ వద్ద పరిస్థితి. గతంలో రైళ్లు.. తరువాత రైలు బస్సు తిరిగిన ఈ ట్రాక్ మీద గత కొన్నేళ్లుగా రైళ్లు తిరగడం లేదు. దీనితో ఇలా తుప్పలతో నిండిపోయింది.

మన్నికైనవే ఎన్నుకోండి

- ఆటలు ఆడుతున్నారా? తస్మాత్ జాగ్రత్త
- రక్షణ కవచాలు లేకుంటే గాయాల పాలే..
- నాసికరం కొన్నారంటే...మూన్నాళ్లే!



క్రీడాపరికరాలు కొనుగోలు చేస్తున్న దృశ్యం



కాకినాడలోని స్పోర్ట్స్ దుకాణంలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వివిధ క్రీడా పరికరాలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): ఆటలు అంటే అందరికీ ఇష్టమే. ఆరేళ్ల వయస్సు నుంచి 14 సంవత్సరాల లోపు బాలబాలికలు వివిధ రకాలైన ఆటలు ఆడడానికి ఉత్సాహం చూపుతారు. ఆసక్తి, అభిరుచి ఉన్న ఆటల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని కలలు కంటారు. వేసవి సెలవులు ఇవ్వడంతో జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ రకాల వేసవి శిక్షణ శిబిరాల్లో చేరేందుకు బాలబాలికలు ఆసక్తి కనపరుస్తున్నారు. క్రీడలకు సంబంధించి ఆడేటప్పుడు లేదా శిక్షణ పొందే సమయంలో క్రీడాపరికరాలు, దుస్తులు, బూట్లు వినియోగించకపోతే గాయాలపాలై ఒక్కోసారి క్రీడలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. వివిధ రకాల క్రీడల్లో వినియోగించే వస్తువులు, క్రీడాపరికరాలు, వాటి ధరలపై కథనం

బాస్కెట్‌బాల్

టీ షర్ట్, షాట్, షూ వినియోగిస్తారు. బాస్కెట్‌బాల్స్ రూ.750 నుంచి రూ.2,500 వరకు, డ్రస్ రూ.900 నుంచి రూ.3,000, షూ రూ.1,500 నుంచి రూ.8,000, నెట్ రూ.400 నుంచి రూ.5,000 వరకు ఉన్నాయి.

క్యారమ్స్

క్యారమ్ బోర్డులు చిన్నవి రూ.1,000 నుంచి రూ.2,000 వరకు, పెద్దవి రూ.1,200 నుంచి రూ.15వేల వరకు, క్వాయిన్స్ రూ.100 నుంచి రూ.500 వరకు, స్ట్రైగర్స్ రూ.50 నుంచి రూ.500 వరకు, స్టాండ్ రూ.2,000, పౌడర్ రూ.40 నుంచి అందుబాటులో ఉన్నాయి.



క్యారమ్ బోర్డు

చెస్

చెస్ బోర్డ్స్ రూ.200 నుంచి రూ.2,000 వరకు, పాన్స్ రూ.100 నుంచి రూ.1,000 వరకు, టైమర్ రూ.2,000 నుంచి రూ.10,000, చెస్ మ్యాట్ రూ.100 నుంచి రూ.500 వరకు ఉన్నాయి.

చెస్ బోర్డు, పాన్స్





అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వివిధ కంపెనీల క్రికెట్ బ్యాట్స్

క్రికెట్

క్రికెట్‌లో హెల్మెట్, గ్లౌజ్, ప్యాడ్స్, ఆర్మ్‌గార్డ్, థైగార్డ్, క్రికెట్ బ్యాట్స్ వినియోగిస్తారు. క్యాస్ట్ బ్యాట్ రూ.1,800 నుంచి రూ.3,500, ఇంగ్లిష్ బ్యాట్ రూ.3,500 నుంచి రూ.60 వేల వరకు, బాల్స్ రూ.200 నుంచి రూ.250 వరకు, మ్యాచ్ బాల్స్ రూ.450 నుంచి రూ.900 వరకు, డ్రస్ రూ.650 నుంచి రూ.3 వేల వరకు, వికెట్స్, ప్యాడ్స్ రూ.1,200 నుంచి రూ.1,500 వరకు, కిట్ బ్యాగ్ రూ.800 నుంచి రూ.15 వేల వరకు, హెల్మెట్ రూ.1,100 నుంచి రూ.9 వేల వరకు ఉన్నాయి.

హాకీ

రూ.650 నుంచి రూ.5,000 వరకు, నెట్ రూ. 25,000, గోల్‌కీపర్ కిట్ రూ.10,000 నుంచి రూ.25,000 వరకు ఉన్నాయి. ఇందులో హెల్మెట్, చెస్ట్‌ప్యాడ్, బాడీ ప్రొటెక్షన్, గ్లౌజ్, ప్యాడ్, నీగార్డ్స్, ఎల్‌బోగార్డ్స్‌ను వినియోగిస్తారు.

బ్యాడ్మింటన్

బ్యాడ్మింటన్‌లో రిస్ట్‌బ్యాన్స్, నీక్యాప్స్, షూ, టీ షర్ట్, షార్ట్స్ వినియోగిస్తారు. ఫెదర్ కాక్స్ కొరత కారణంగా ఎక్కువ కాలం మన్నిక కోసం నైలాన్ కాక్స్ ఉపయోగిస్తున్నారు. బ్యాట్స్ రూ.650 నుంచి రూ.15,000 వరకు, నెట్స్ రూ.350 నుంచి రూ.3,000 వరకు, కాక్స్ బ్యారర్ రూ.300 నుంచి రూ.4,000 వరకు అమ్ముతున్నారు.

హ్యాండ్‌బాల్

హ్యాండ్‌బాల్‌లో టీషర్ట్, షార్ట్, షూ వినియోగిస్తారు. బాల్స్ రూ.700 నుంచి రూ.5,000 వరకు, నెట్స్ రూ.1,000 నుంచి రూ.2,000 వరకు ఉన్నాయి.



వివిధ కంపెనీల ఫుట్‌బాల్స్, వాలీబాల్స్

ఫుట్‌బాల్


ఫుట్‌బాల్‌లో చిన్‌గార్డ్స్ వినియోగిస్తారు. బాల్స్ రూ.800 నుంచి రూ.2,500 వరకు, నెట్స్ రూ.500 నుంచి రూ.15,000 వరకు ఉన్నాయి. డ్రస్ రూ.800 నుంచి రూ.1,500 వరకు అందుబాటులో ఉంది.

వాలీబాల్

బాల్స్ రూ.600 నుంచి రూ.1,800 వరకు, నెట్ రూ.400 నుంచి రూ.5,000 వరకు, డ్రస్ రూ.800 నుంచి రూ.8,000 వరకు ఉన్నాయి.

టేబుల్ టెన్నిస్

టీటీ బ్యాట్స్ రూ.400 నుంచి రూ.5,000 వరకు, బాల్స్ రూ.30 నుంచి రూ.250 వరకు ఉన్నాయి. టీటీ బోర్డ్స్ రూ.25,000 నుంచి రూ.80,000 వేలు వరకు దొరుకుతున్నాయి.



టెన్నిస్ బ్యాట్, బాల్స్

త్రోబాల్

బాల్స్ రూ.700 నుంచి రూ.1,500 వరకు, నెట్ రూ.600 నుంచి రూ.2,500 వరకు ఉన్నాయి. ఈ ఆటలో షార్ట్, టీ షర్ట్, షూ వినియోగిస్తారు.

స్కేటింగ్

స్కేట్స్, హెడ్‌గార్డ్, ఎల్‌బో గార్డ్, నీగార్డ్స్, షూ, స్కేటింగ్ డ్రస్ వినియోగిస్తారు. స్కేటింగ్ షూ రూ.400 నుంచి రూ.10,000, డ్రస్ రూ.500 నుంచి రూ.5,000 వరకు, ప్రొటెక్షన్ కిట్ రూ.400 నుంచి రూ.4,000 వరకు ఉన్నాయి.

టెన్నిస్

ర్యాకెట్‌లు రూ.1,500 నుంచి రూ.15,000 వరకు, బాల్స్ రూ.500 నుంచి రూ.1,200 వరకు ఉన్నాయి.

తైక్వాండో..

తైక్వాండో డ్రస్ రూ.500 నుంచి రూ.1,200 వరకు ఉన్నాయి.

బాల్ బ్యాడ్మింటన్

బ్యాట్స్ రూ.500 నుంచి రూ.5,000 వరకు, బాల్స్ రూ.60 నుంచి రూ.150 వరకు అమ్ముతున్నారు.

షాట్‌పుట్

8ఎల్‌బీ, 16ఎల్‌బీ, 12ఎల్‌బీబీ రూ.1000 నుంచి రూ.2,000 వరకు ఉన్నాయి.

స్విమ్మింగ్

క్యాప్స్, గాగుల్స్, ఇయర్ ప్లగ్స్ డ్రస్ వినియోగిస్తారు. స్విమ్ సూట్స్ రూ.100 నుంచి రూ.2,000 వరకు, గాగుల్స్ రూ.150 నుంచి రూ.5,000 వరకు, షాట్స్ రూ.250 నుంచి రూ.2,000 వరకు ఉన్నాయి.

స్పోర్ట్స్ షూ

స్పోర్ట్స్ షూ రూ.600 నుంచి రూ.10,000 ధరల్లో అందుబాటులో ఉన్నాయి.

క్రీడా పరికరాల కొనుగోలులో తీసుకోవల్సిన జాగ్రత్తలు

క్రీడాపరికరాలు ఆథరైజ్డ్ డీలర్ల వద్ద కొనుగోలు చేయాలి. నాసిరకం కంపెనీలు, డూప్లికేట్ కంపెనీ వస్తువుల పట్ల అప్రమత్తత కలిగి ఉండాలి. క్రీడా పరికరాలు తయారు చేసి ఎక్కువ సంవత్సరాలు కానివి కొనుగోలు చేయాలి. క్రికెట్, షటిల్, టెన్నిస్ బ్యాట్స్ కొనుగోలులో హ్యాండిల్స్, పగుళ్లు, ఫ్రేమ్ క్రాక్స్ లేకుండా చూసుకోవాలి. నెట్ నాణ్యత కలిగినది కొనుగోలు చేయాలి. తక్కువకు వస్తున్నాయని డూప్లికేట్ కంపెనీలు కొనుగోలు చేస్తే మూన్నాళ్లకే మూలకు చేరడం ఖాయం.

భవిష్యత్‌లో చైనా టెక్నాలజీతో విగ్రహాలు

- సెమినార్‌లో పాల్గొన్న శిల్పి రాజ్‌కుమార్
- తయారీలో కొత్త పోకడలపై అధ్యయనం



చైనాలో విగ్రహాల తయారీ నిపుణులతో శిల్పి రాజ్‌కుమార్

కొత్తపేట: చైనా టెక్నాలజీని భవిష్యత్‌లో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆ తరహా విగ్రహాలు రూపకల్పనపై దృష్టి సారించనున్నట్టు అంతర్జాతీయ శిల్పి డాక్టర్ డీ రాజ్‌కుమార్‌వుడయార్ తెలిపారు. చైనాలో నూతన టెక్నాలజీతో విగ్రహాల తయారీపై జరిగిన సెమినార్‌లో రాష్ట్రం నుంచి ఆయన పాల్గొన్నారు. శుక్రవారం ఆ సెమినార్ విశేషాలను వివరించారు. వారం రోజుల పాటు సాగిన సెమినార్‌లో 250 దేశాల నుంచి వివిధ రకాల విగ్రహాల శిల్పులు పాల్గొన్నారన్నారు. ఇక్కడ సిమెంట్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కాంస్యంతో విగ్రహాలు తయారు చేస్తున్నామని, అక్కడ వీటితో పాటు ఇంకా అనేక రకాల లోహాలతో విగ్రహాలు తయారు చేస్తున్నారని తెలిపారు. భారీ కాంస్య విగ్రహాలను నిర్మించడంలో చైనా కంపెనీలకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. సంప్రదాయ క్యాస్టింగ్ పద్ధతులకు ఆధునిక టెక్నాలజీని కలిపి భారీ స్థాయి విగ్రహాలను చైనా కంపెనీలు తయారు చేస్తున్నాయని, అత్యంత ఎత్తైన విగ్రహాలు కూడా ఆ దేశం టెక్నాలజీ ద్వారానే తయారవుతున్నాయన్నారు.

ముందు చిన్న నమూనా విగ్రహం తయారుచేసి, దానిని 3 డీ స్కానింగ్ చేసి, కంప్యూటర్ డిజైనింగ్ ద్వారా కోరుకున్న సైజుకు ఇమేజ్‌ను పెంచుతారని తెలిపారు. ఎత్తైన విగ్రహాల విడి భాగాలను సులభంగా పోత పోసేందుకు ఫౌండ్రీలు ఉన్నాయని తెలిపారు. పెద్ద పెద్ద ఫౌండ్రీల వల్ల తక్కువ సమయంలో విడి భాగాలను తయారు చేసే వీలు ఉంటుందన్నారు. భారీ విగ్రహాలు నెలకొల్పే విషయంలో వివిధ దేశాలు, రాష్ట్రాలు చైనా కంపెనీల వైపు మొగ్గు చూపుతున్నాయన్నారు. విగ్రహాలే కాక పార్కులు, సాంస్కృతిక చిహ్నాలు, వివిధ కళాకృతులు నిర్మిస్తారని తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కరప: మండలం గొర్రిపూడి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి ఒకవ్యక్తి మృతి చెందాడు. గొర్రిపూడి గ్రామానికి చెందిన యర్రంసీడి సత్యనూకరాజు(69)కి మతిస్థిమితం సరిగా ఉండదు. అప్పుడప్పుడూ ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా బయటకు వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చేస్తుండేవాడు. ఈ క్రమంలో నూకరాజు ఈ నెల 8వ తేదీన రాత్రి 7 గంటలకు బయటకు వెళ్లి ఎంతసేపటికి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం 6 గంటలకు అదే గ్రామానికి చెందిన ఒంటి వీరగణేష్ నూకరాజు కొడుకుకు ఫోన్ చేసి నూకరాజు రోడ్డుపక్కన చనిపోయి ఉన్నాడని చెప్పాడు.

మృతుని కుమారుడు ఘటనా స్థలానికి వెళ్లి, తన తండ్రి నూకరాజును ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి, వెళ్లిపోయిందని కరప పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి, కరప ఎస్‌ఐ టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకుకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఋణగ్రహీత(లు) : శ్రీమతి కదలి సరోజిని, భర్త : లేటు శ్రీ కదలి వెంకటేశ్వరరావు (కదలి వెంకటేశ్వరరావు గారి చట్టబద్ధ వారసురాలు), డి.నెం.1-243, ఎన్‌టిఆర్ వాటర్ ప్లాంట్ దగ్గర, వెదురుపాక సవరం, రాయవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533346. కుమారి కదలి ఇందు, తండ్రి : కదలి వెంకటేశ్వరరావు (లేటు), డి.నెం.1-243, ఎన్‌టిఆర్ వాటర్ ప్లాంట్ దగ్గర, వెదురుపాక సవరం, రాయవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533346. కుమారి కదలి సాయి లక్ష్మి, తండ్రి : కదలి వెంకటేశ్వరరావు (లేటు), డి.నెం.1-243, ఎన్‌టిఆర్ వాటర్ ప్లాంట్ దగ్గర, వెదురుపాక సవరం, రాయవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533346. **డిమాండ్ నోటీసు తేది: 15-09-2021**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.15.09.2021 నాటికి రూ.49,32,666/- + తేది.16.09.2021 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-05-2025 నాటికి రూ.51,46,598/- + తేది.09.05.2025** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1383/2013, తేది.16.05.2013 ప్రకారం శ్రీ కదలి వెంకటేశ్వరరావు (లేటు), తండ్రి : రామకృష్ణ, రామచంద్రాపురం ఎస్‌ఆర్‌ఓ ప్రకారం గల ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం, రామచంద్రాపురం సబ్ రిజిస్ట్రీ, వెదురుపాక సవరం గ్రామ పంచాయితీ ఏరియా హామ్లెట్‌లో, వెదురుపాక సవరం గ్రామ సర్వే నెం.135/1, 1వ బ్లాక్ లోని 205.1/9 చ॥గ॥లు లేదా 172.25 చ॥మీ॥ల ఖాళీ స్థలం, అందు కొత్తగా నిర్మించిన కొత్త డి.నెం.1-240తో గల ఆర్‌సిసి నివాస ఇల్లు (పాత డి.నెం.1-105తో గల పాత పెంకుటిల్లు స్థానంలో). హద్దులు : తూర్పు : 52.0 అ॥లు లేదా 15.849 మీ॥లు - వాసంశెట్టి చిన్నబాబు గారి ఇల్లు, పడమర : 52.0 అ॥లు లేదా 15.849 మీ॥లు - వి. సూరయ్య గారి ఇల్లు, ఉత్తరం : 35.06 అ॥లు లేదా 10.821 మీ॥లు - జి. చంద్రయ్య గారి స్థలం, దక్షిణం : 35.06 అ॥లు లేదా 10.821 మీ॥లు - రోడ్డు.

రిజర్వు ధర : రూ.33,75,000/- ధరావత్తు : రూ.3,37,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578

ఋణగ్రహీత(లు) : శ్రీమతి మామిడి వీర చంద్ర కుమారి, మెస్సర్స్ శ్రీ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ యొక్క ప్రొప్రయిటర్, భర్త : శ్రీ కామేశ్వరరావు, డి.నెం.10-1-111, తిమ్మరాజు వీధి, పిఠాపురం - 533450, తూర్పు గోదావరి జిల్లా. వేరొక చిరునామా: మెస్సర్స్ శ్రీ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి మామిడి వీర చంద్ర కుమారి, భర్త : శ్రీ కామేశ్వరరావు, డి.నెం. 7-164, షాపు నెం.1, మెయిన్ రోడ్డు, మార్కెట్ సెంటర్, ఉప్పాడ యు కొత్తపల్లి, తూర్పు గోదావరి జిల్లా - 533448. **డిమాండ్ నోటీసు తేది: 02-12-2022**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.01.12.2022 నాటికి రూ.25,88,256/- + తేది.02.12.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది.07-05-2025 నాటికి రూ.41,08,945/- + తేది.08.05.2025** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం ఎస్‌ఆర్‌ఓ, డాక్యుమెంట్ నెం.2674/2018, తేది.07.05.2018 ప్రకారం శ్రీమతి మామిడి వీర చంద్ర కుమారి, భర్త: కామేశ్వరరావు గారి పేరున గల ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం ఎస్‌ఆర్‌ఓ, పిఠాపురం మండలం, జాములపల్లి గ్రామ పంచాయితీ, గ్రామం, జిరాయితీ వెట్ ఎస్.నెం.73-1బి, డి.నెం.3-142 దగ్గర ఇంటి ప్లాట్లుగా విభజించబడిన భూమి మొత్తం ఎ.1.00 సెంట్లు, దీనిలో 726 చ॥గ॥లు లేదా 607 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : అంబటి రామిరెడ్డి మరియు ఇతరుల భూమి, పడమర: హక్కుదారుని భూమి, ఉత్తరం : ఆస్తి రజిమెంటరీ హక్కులతో, మార్గం యొక్క హక్కులు, మొ॥వాటితో గల 12 అ॥ల వెడల్పు నడక మార్గం.

రిజర్వు ధర : రూ.26,46,000/- ధరావత్తు : రూ.2,64,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 29-05-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-05-2025 నుండి 28-05-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:08-05-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అనుమానాస్పద స్థితిలో మహిళా హాస్టల్ వార్డెన్ మృతి

- పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన



పెద్దాపురంలో రోడ్డుపై ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు, ప్రజాసంఘాలు



నాగమల్లి (ఫైల్)

పెద్దాపురం: మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా హాస్టల్ వార్డెన్ నిండుకుండల నాగమల్లి (23) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. రౌతులపూడి మండలం మెరక సోమవారానికి చెందిన ఈమె ఏడాదిగా హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్నారు. గురువారం అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడటంతో కళాశాల సిబ్బంది పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఆస్పత్రికి చేరుకున్న మృతురాలి తల్లితండ్రులు, బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఉదయం మృతురాలి బంధువులు ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్డుపై బైఠాయించి యాజమాన్యం తప్పిదం వల్లే ఈ ఘటన జరిగిందని ఆత్మహత్య కాదు హత్యేనంటూ నినాదాలు చేశారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయలంటూ డిమాండ్ చేస్తూ మెరక సోమవరం గ్రామస్తులు, ప్రజా సంఘాలు ఆందోళన చేపట్టాయి. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు అక్కడకు చేరుకుని పూర్తిన్యాయం చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మనస్థాపంతోనే యువతి ఆత్మహత్య

గండేపల్లి: మనస్థాపంతోనే ఆ యువతి ఆత్మహత్యకు పాల్పడినట్టు గండేపల్లి ఎస్సై యూవీ శివ నాగబాబు తెలిపారు. ఆమె తన గ్రామానికి చెందిన శెట్టి బత్తుల శివ దుర్గను ప్రేమించిందన్నారు. శివ దుర్గ ఆమెను వివాహం చేసుకునేందుకు నిరాకరించడంతో మనస్థాపం చెంది ఆమె ఉంటున్న గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్టు తెలిపారు. మృతురాలి తల్లి దేవుడమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయనున్నట్టు పేర్కొన్నారు.

కిక్ బాక్సర్‌కు ఎస్పీ అభినందన



లేఖా నిహారికను అభినందిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ క్రైం: కిక్ బాక్సింగ్‌లో రాణిస్తున్న కాకినాడ నగరానికి చెందిన యువతి లేఖా నిహారికను ఎస్పీ బిందు మాధవ్ శుక్రవారం ఆయన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేఖా నిహారిక కేరళలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ శిక్షణలో రాణించి హంగేరియన్ వాకో వరల్డ్ కప్ పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. వచ్చే నెల 12 నుంచి 15వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని అన్నారు. ఈ పోటీలలో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సత్యనారాయణ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

తాళ్లరేవు: యానాం-ద్రాక్షారామ రహదారిలో సుంకరపాలెంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మడికి సత్యనారాయణ(69) మృతిచెందాడు. కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు స్థానిక అంబేడ్కర్‌నగర్‌కు చెందిన మడికి సత్యనారాయణ రహదారి చెంతన ఉన్న కుళాయి వద్దకు నీరు పట్టుకునేందుకు రాగా ఆ సమయంలో ద్రాక్షారామ నుంచి యానాం వేగంగా వెళుతున్న వ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో సత్యనారాయణ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాబాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/దాఖ్లా వేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 27.05.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 27.05.2025, మ॥ 3.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 27.05.2025, ఉదయం 11.00 గం॥ల లోపు

క్ర. నెం	ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	మెస్సర్స్ సాగర్ సా మిల్ అండ్ టింబర్ డిపో, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ గొరివట్టు ప్రసాద రావు (మరణించినారు).	రూ. 108.38 లక్షలు	ఆస్తి-1: తూర్పుగోదావరి జిల్లా, తుని సబ్-రిజిస్ట్రీ, తొండంగి మండలం, ఎ కొత్తపల్లి గ్రామ పంచాయితీ మరియు గ్రామం, ఎస్.నెం: 280/1, డి.నెం 1-4 గల 1258.40 చ॥గ॥ లేదా 1057.06 చ॥మీ॥ స్థలం (వాస్తవానికి అందుబాటులో ఉన్న స్థలం విస్తీర్ణం 1248 చ॥గ॥) మరియు అందులోని బిల్ట్ రూఫ్ షెడ్ & సత్య శ్రీనివాస్ సా మిల్లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 74.69 లక్షలు	రూ. 7.47 లక్షలు
	మరణించిన ఋణగ్రహీత శ్రీ గొరివట్టు ప్రసాద రావు యొక్క చట్టబద్ధమైన వారసులు: 1. శ్రీమతి. గొరివట్టు సత్య ప్రశాంతి, భర్త: జి. ప్రసాద రావు (లేటు), 2. మైనర్ గొరివట్టు డేవిడ్ ఖాన్ దయాసాగర్ (ఆయన తల్లి మరియు నేచురల్ గార్డియన్ అయిన శ్రీమతి. గొరివట్టు సత్య ప్రశాంతి ద్వారా ప్రాతినిధ్యం వహించారు), 3. మైనర్ గొరివట్టు బిబిల పాల్ ప్రేమ్ సాగర్ (ఆయన తల్లి మరియు నేచురల్ గార్డియన్ అయిన శ్రీమతి. గొరివట్టు సత్య ప్రశాంతి ద్వారా ప్రాతినిధ్యం వహించారు) & హామీదారు: శ్రీమతి. గొరివట్టు సత్య ప్రశాంతి, భర్త: జి. ప్రసాద రావు (లేటు).				
			ఆస్తి-2: ఐటం నెం.1: తూర్పుగోదావరి జిల్లా, తుని సబ్-రిజిస్ట్రీ, దానవాయిపేట గ్రామపంచాయితీ, తొండంగి మండలం, తాటియాకులపాలెం గ్రామం, ఎస్ నెం 876/12, డి నెం : 11- 5 కలిగిన 74.89 చ॥గ॥ లేదా 62.59 చ॥ మీ॥ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. ఐటం నెం.2: తూర్పుగోదావరి జిల్లా, తుని సబ్-రిజిస్ట్రీ, దానవాయిపేట గ్రామపంచాయితీ, తొండంగి మండలం, తాటియాకులపాలెం గ్రామం, ఎస్ నెం 876/12, డి నెం : 11- 5 కలిగిన 646.48 చ॥గ॥ లేదా 540.54 చ॥ మీ॥ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. రెండు ఐటెంలు కలిపి స్థలం మొత్తం విస్తీర్ణం - 721.37 చ॥గ॥.	రూ. 17.53 లక్షలు	రూ. 176 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 23.05.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం, విశాఖపట్నం బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013591 కు తేది: 27.05.2025, ఉ॥ 11:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 05.05.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్